రాజ్యసభ సభ్యులు, వైవి.సుబ్బారెడ్డిని కలిసిన దండి

విశాలాంధ్ర - నరసన్నపేట : రాజ్యసభ సభ్యులు, వై.వి.సుబ్బారెడ్డిని శుక్రవారం వైసిపి యువజన విభాగం ప్రధాన కార్యదర్శి, దండి జయప్రకాష్ మర్యాద పూర్వకంగా కలిశారు. శ్రీకాకుళంలోని ఒక కళ్యాణ మండపంలో వైసిపి జిల్లా స్థాయి సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన సుబ్బారెడ్డితో, జయప్రకాష్ కలిసి, మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి, వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రజలకు తెలియ చేస్తూ, జిల్లా వైసిపి అధ్యక్షులు, ధర్మాన కృష్ణ దాస్ నాయకత్వంలో జగన్మోహన్‌రెడ్డిని రెండవ సారి ముఖ్య మంత్రిగా గెలిపించేందుకు యువత కృషి చేస్తున్నారని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నరసన్నపేట నియోజక వర్గ నాయకులు పాల్గొన్నారు.

మే 5న ఓట్ ఫ్రమ్ హోం

- దివ్యాంగులు, 85 ఏళ్ల వారికి అవకాశం

- జిల్లా ఎన్నికల అధికారి మనజీర్ జిలానీ సమూన్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : హెూం ఓటింగ్ (ఇంటి నుంచే ఓటు వేసే ప్రక్రియ)కు సానుకూలంగా ఉన్న 85 సంవత్సరాలు పైబడిన, అలాగే దివ్యాంగ ఓటర్ల వివరాలను ఆయా ఆర్వోలకు అందజేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్ తెలిపారు. ఏ ఒక్కరు కూడా ఓటు వేయలేక పోయామని బాధపడే పరిస్థితి ఉండకూడదన్నదే దీని ప్రధాన ఉద్దేశ్యమని, వచ్చేనెల 5 నుంచి 8వ తేదీ వరకు నాలుగు రోజులపాటు జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా హెూం ఓటింగ్ ఉంటుందని వెల్లడించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం ఉదయం ఆర్వోలు, ఏఆర్వో (తహసిల్దార్లు), సెక్టార్ ఆఫీసర్లు, బీఎల్‌వోలు, సూపర్‌వైజర్స్‌కు ఒరియంటేషన్ కార్యక్రమం నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 13వ తేది నాటికి అర్హులైన వారి జాబితా సిద్ధమవుతుందని, 14వ తేదీన దీనిపై విస్తృత ప్రచారం కల్పించి, 15, 16, 17 తేదీలలో 12డి దరఖాస్తును బిఎల్వోలు స్వయంగా ఆయా ఓటర్ల వద్దకు వెళ్లి అందజేయాల్సి ఉంటుందన్నారు. వీటిని ఈ నెల 22వ తేదీ నాటికి బీఎల్‌వోలు, సెక్టారు అధికారులు సంయుక్తంగా తిరిగి వెళ్లి ధ్రువీకరణ పత్రాలు స్వీకరించాలని.. హెూం ఓటింగ్ కావాలో? వద్దో? వారి నుంచి హామీ పత్రం తీసుకోవాలన్నారు. ఓటర్ల జాబితాలో నమోదైన వయస్సు ఆధారంగా తీసుకుని 85 ఏళ్లు పైబడిన హెూం ఓటింగ్ కావాలనే వారు, సదరం సర్టిఫికెట్‌లో 40శాతం పైబడి దివ్యాంగత్వం ఉన్న వారి నుంచి మాత్రమే 12డి ఫారంపై అంగీకార పత్రాలు తీసుకుని ఆర్వో కార్యాలయానికి నివేదిక అందజేయాలన్నారు. వారందరికీ ఇంటి వద్దనే మే 5 నుంచి 8వ తేదీ వరకు ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పిస్తామన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పోస్టల్ బ్యాలెట్, అబ్సెంటీ ఓటింగ్‌పై కేంద్ర ఎన్నికల కమీషన్ నిబంధనలపై పీపీటీ ద్వారా శిక్షణ తీసుకున్న సిబ్బంది ఆ తర్వాత సార్వత్రిక ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెరిగేందుకు కృషిచేయాలన్నారు. శిక్షణా కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, జిల్లా పరిషత్ సీఈవో డి. వెంకటేశ్వరరావు, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి జి.వి.చిట్టి రాజు, శిక్షణ కార్యక్రమాల సమన్వయకర్తలు బాలాజీ నాయక్, ఎం.కిరణ్ కుమార్, ఈడిఎం చంద్ర శేఖర్ తదితరులు ఉన్నారు. ఏఆర్వో (తహసిల్దార్లు), బీఎల్‌వోలు వీడియో కాన్ఫరెన్స్‌నకు ఆయా మండలాల నుంచి హాజరయ్యారు.

హెూం ఓటింగ్ అంటే... ఎన్నికల సంఘం అధికారులు ఓటర్ల ఇళ్లకు వెళ్లి ఓటు వేసేలా చేసే ప్రక్రియను ఇంటింటికి ఓటింగ్ అంటారు. ప్రత్యేక పోలింగ్ బృందాలు పోస్టల్ బ్యాలెట్ల ద్వారా ఈ ఓటింగ్ నిర్వహిస్తాయి. ఇందులో ఓటరు వయస్సు 85 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ ఉండాలి. వికలాంగ ఓటర్లకు కూడా ఇంటి నుంచి ఓటు వేసే అవకాశం లభిస్తుంది. కోవిడ్ వంటి అంటు వ్యాధులతో బాధపడుతున్న వారికి ఈ అవకాశం ఇవ్వనున్నారు.

ఎలా దరఖాస్తు చేసుకోవాలి... హెూమ్ ఓటింగ్ కోసం దరఖాస్తు చేసుకునే అర్హత గల దరఖాస్తుదారులు వారి నియోజకవర్గ పరిధిలో రిటర్నింగ్ అధికారికి ఫారం 12-డి ని సమర్పించాలి. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన 5 రోజుల్లోగా (ఈనెల 18 నుంచి 22 నాటికి) ఓటరు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తు ఆమోదం పొందిన తర్వాత ఇద్దరు ఎన్నికల సంఘం అధికారులు పోలింగ్ బృందంతో కలిసి ఓటరు ఇంటికి వస్తారు. ఈ ఓటర్ల జాబితాను ఆ ప్రాంత పార్టీ అభ్యర్థులకు సైతం అందజేస్తారు. వచ్చేనెల 5వ తేదీ నుంచి 8వ తేదీ లోగా ఓటింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత, బ్యాలెట్ పేపర్ రిటర్నింగ్ అధికారి వద్ద భద్రంగా ఉంచుతారు. ఈ బ్యాలెట్ పేపర్ల లెక్కింపు ప్రక్రియ సాధారణ ఓట్ల లెక్కింపు సమయంలో జరుగుతుంది.

157 మంది సచివాలయ వలంటీర్లు రాజీనామా

విశాలాంధ్ర - సోంపేట : సోంపేట మండలానికి చెందిన గ్రామ సచివాలయ వలంటీర్లు సామూహికంగా శుక్రవారం రాజీనామాలు సమ ర్పించారు. ఎంపీడీఓ రామా రావుకు కార్యాలయంలో రాజీనామా పత్రాలు అందించారు. ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీకి చెందిన నేతలు గత కొంత కాలంగా వలంటీర్లపై అనవసరమైన రాద్ధాంతం చేయడం, తమ సేవలపై దుష్ప్రచారాలు చేయడం పట్ల ఆవేదనతో తమ విధులకు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు బిఆర్‌సిపురం నుంచి 22 మంది, బెంకిలి నుంచి 8 మంది, గొల్లవూరు నుంచి 16 మంది, సోంపేట 1 సచివాలయ పరిధిలో 54 మంది, సోంపేట 2 పరిధిలో 30 మంది, సోంపేట 3 పరిధిలో 13 మంది, జింకిభద్రలో 14 మంది రాజీనామాలు చేయడం గమనార్హం.

రానున్నది టీడీపీ ప్రభుత్వమే : ఎంపీ రామ్మోహనాయుడు

విశాలాంధ్ర - మందస : రానున్న ఎన్నికల్లో టీడీపీ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలిచి టీడీపీ ప్రభుత్వం ఏర్పడుతుందని ఎం.పి రామ్మోహ నాయుడు అన్నారు. శుక్రవారం మండలంలో కొండలోగాం, టంగారిపుట్టి, కుసుమాల, చీపి, బుడారిసింగి, బోగారిపురం పంచాయతీల్లో ఎన్నిక ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబునాయుడు ప్రవేశ పెట్టనున్న సూపర్ సిక్స్ పథకాల గురించి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పలాస టీడీపీ అభ్యర్థి శిరీషా ఉన్నారు. అలాగే పిడిమందస, సొండి పూడి, బెల్లుపటియా గ్రామాల్లో మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు బావన దుర్యోధన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో టీడీపీ పార్టీని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో దాసరి తాతారావు, జి.కె.నాయుడు, హేమబాబు చౌదరి, కుప్పాయి గోపాల్, తమిరి భాస్కరరావు, రట్టి లింగరాజు, లబ్బ రుద్రయ్య, ఎం.నవీన్‌కుమార్, సిర్ల కృష్ణారావులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన వైసీపీ మద్దతు కుటుంబాలు

విశాలాంధ్ర - నరసన్నపేట : స్థానిక నక్కవీధికి చెందిన పలు వైసిపి కుటుంబాలు గురువారం తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నాయి. వైసిపి సీనియర్ నాయ కుడు, నక్క తవుడుతో పాటు యాదవ సంఘానికి చెందిన కొర్రాయి కృష్ణయాదవ్, గొలివి శిమ్మయ్య, రాంబాబుకు చెందిన కుటుంబాలు టిడిపిలోకి చేరారు. ఈ సందర్భంగా నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి, బగ్గు రమణమూర్తి వీరికి దేశం కండువాలు వేసి, పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టిడిపి విజయానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, రాష్ట్రంలో అవినీతి పాలనకు స్వస్తి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇంఛార్జ్, బలగ ప్రవీణ్‌కుమార్, టిడిపి ప్రతతినిధులు, గొద్దు చిట్టిబాబు, కింజరాపు రామారావు, బోయిన ఆనంద్, నేతింటి విశ్వేశ్వరరావు, కింజరాపు ముసలినాయుడు, బెవర రాము, పూణ్ణ వేంకటేశ్వరరావు, వారణాశి రమేష్, జామి వెంకటరావు, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే వైసీపీ ఎన్నికల అజెండా

రాష్ట్ర మంత్రి డాక్టర్ అప్పలరాజు

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : అభివృద్ధి, సంక్షేమం వైసీపీ ఎన్నికల అజెండా గా ప్రజల వద్దకు వెళ్తున్నామని రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. శుక్రవారం బైపల్లి గ్రామానికి చెందిన మోస బాబూరావు, మైలపల్లి ధనరాజ్, డొంక ఉగాది, పి. రాజేశ్వరి, తెప్పల రామకృష్ణ, తామాడ అర్జున, రాజేష్ తదితర 25 కుటుంబాలు టీడీపీ ని వీడి వైసీపీ లో చేరారు. వారికి పార్టీ కండువా లు వేసి మంత్రి అప్పలరాజు వైసీపీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ జగనన్న పాలన పట్ల యువత ఆకర్షితులవుతున్నారని అన్నారు. సంక్షేమం అందించడంలో ఎటువంటి వివక్షకు తావు లేకుండా అన్ని వర్గాలకు సంక్షేమం అందించిన ఘనత వైసీపీ కే దక్కుతుంది అన్నారు. మళ్లీ జగనన్న వస్తేనే సంక్షేమం అందుతుంది అనే భావన ప్రతి ఒక్కరిలో ఉందన్నారు. జగనన్న పాలనకు ప్రజలు జేజేలు పలుకుతున్నారని అన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా గ్రామ స్వరాజ్యం సాకారం చేసారని, మళ్లీ జగన్ సిఎం కావలసిన చారిత్రాత్మక అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి ఉప్పరపల్లి ఉదయ్ కుమార్, పిఎసిఎస్ చైర్మన్ దువ్వాడ మధుకేశవరావు, బైపల్లి సర్పంచ్ ప్రతినిధి డొంక విద్యాసాగర్, మాజీ ఎంపీటీసీ ఇరోతు హేమంతరాజు, మామిడి గోపి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో శాంతినికేతన్ టాప్

విశాలాంధ్ర - రణస్థలం : శుక్రవారం ఆంధ్ర ప్రదేశ్ ఇంటర్మీడిట్ ఫలితాలు విడుదల చేశారు. ఈ ఫలితాల్లో మండల కేంద్రంలో ఉన్న శాంతి నికేతన్ జూనియర్ కళాశాల విద్యా ర్థులు మళ్లీ హవా కొనసాగించి మండల టాపర్‌గా నిలుశారు. ఇంటర్ మొదటి సంవత్సరంను చెందిన ఎంపిసి విద్యార్థి పి అశ్మిత 470 మార్కులకు గాను 458 మార్కులతో అగ్రస్థానంలో నిలిచింది. బైపీసి విద్యార్థి ఎస్ భవానీ 440 మార్కులకు గాను 396 మార్కులు సాదించింది. అలాగే ఇంటర్ ద్వితియ సంవత్సరం ఎంపీసీకి చెందిన డి భవానీ 1000 మార్కులకు గాను 982 మార్కులు సాదించి మండల టాపర్ నిలిశారు. బైపీసి సిహెచ్‌వి జాహ్నవి 1000 మార్కులకు గాను 972 మార్కులు సాదించారు. ఉత్తమ ఫలితాలు సాదించిన విర్యార్థులకు శాంతినికేతన్ కళాశాల చైర్మెన్ గుంటుక చంద్రశేఖర్ అభినందనలు తెలిపి మిటాయి తినిపించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ మా శాంతినికేతన్ జూనియర్ కళాశాల విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందిస్తున్నామని అందువలనే మంచి ఫలితాలను సాదిస్తున్నామని తెలిపారు. అనంతరం విదార్థులకు కళాశాల అద్యాపకులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

నిరంతర సేవకులకు ఉపశమనం కలిగించిన జిల్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : నిరంతర సేవకులైన పోలీసులకు, ట్రాఫిక్ సిబ్బందికి జిల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేసవిని దృష్టిలో పెట్టుకొని నిత్య మజ్జిక సేవలు చేస్తున్న విషయం విధితమే. సేవలో భాగంగా శుక్రవారం ఒకటవ, రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ తోపాటూ నగరంలో పలు ముఖ్య కూడాలిలో తమ వర్ణింపరాని సేవలు అందిస్తున్న ట్రాఫిక్ సిబ్బందికి మజ్జికను అందించారు. జిల్ ఫౌండేషన్ అధ్యక్షులు జాడ సాయి మాట్లాడుతూ వేసవితాపం ఎక్కువ అవ్వటంతో మజ్జిక సేవలను నిరంతరం అంది స్తున్నామని, పోలీసుల సేవలకోసం ఎంత చెప్పినా తక్కువేనన్నారు. ఈ సందర్భంగా జిల్ సేవలను కొనియాడుతూ అధ్యక్షులు జాడ సాయి, జెసిఐ శ్రీకాకుళం మెయిన్ ఉపాధ్యక్షులు ఉర్లం శివతేజలను పోలీస్ సిబ్బంది అభినందిస్తూ సేవలు కొనసాగాలని ఆకాంశించారు.

గిరి శిఖరాల్లో ఎంఎల్‌ఏ శాంతి ప్రచారం

విశాలాంధ్ర - కొత్తూరు : మండలం ఎత్తైన గిరి శిఖర గిరిజన గ్రామాల్లో పాతపట్నం వైసిపి అభ్యర్థి ఎంఎల్‌ఏ రెడ్డి శాంతి శుక్రవారం పర్యటించారు. వైసిపి ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాల ను వివరిస్తూ ఎంఎల్‌ఏ శాంతి గిరిజనులతో మాటామంతీ కలిపారు. ఈ ఎన్నికల ప్రచారం లో స్థానిక వైసిపి నాయకులు పాల్గొన్నారు.

మేలు చేసిన ప్రభుత్వానికి అండగా నిలవండి

ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

విశాలాంధ్ర - జలుమూరు/సారవకోట : మేలు చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనకు అండగా నిలబడి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మళ్లీ జగనన్న సంక్షేమ ప్రభుత్వానికి పట్టం కట్టాలని నరసన్నపేట శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్ పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం సారవకోట మండలం పెద్ద లంబ, గోవర్ధనపురం పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఎన్నికల ముందు దొంగ హామీలతో మీ ముందుకు వస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకుల మాటలు నమ్మవద్దని హితువు పలికారు. మీ కుటుంబానికి మేలు చేకూర్చిన మనసున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనకు మద్దతు తెలపాలని -కోరారు. ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి వైకాపా అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను, ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్ను ఆశీర్వదించాలని వీరు కోరారు. మండల పార్టీ అధ్యక్షులు వరుదు వంశీకృష్ణ, వరుదు దేవీప్రసాద్, పిఎసిఎస్ అధ్యక్షులు గెల్లంక్ వెంకటరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ పెరుమాళ్ల తవిటినాయుడు, వైస్ చైర్మన్ బొంగు కొండయ్య, వైస్ ఎంపీపీ గుణుపురం రామారావు, అసిరయ్య, సర్పంచ్ షన్ముఖరావు, సర్పంచ్లు, ఎంపిటీసీలు, వైకాపా ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

జై భారత్ ఎమ్మెల్యే అభ్యర్థికి అడుగడుగునా ఆదరణ

విశాలాంధ్ర - నందిగాం : మండలంలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న జై భారత్ నేషనల్ పార్టీ టెక్కలి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బైపల్లి పరమేశ్వరరావుకు అడుగడుగున ఆదరిస్తూ స్వాగతం పలుకుతూ సంఘీ భావం తెలుపుతున్నారు. ఈ సందర్భంగా జై భారత్ ఎమ్మెల్యే అభ్యర్థి పరమేశ్వరరావు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ప్రజలందరికీ అన్ని వర్గాల ప్రజలకు చట్టపరమైన సంక్షేమ పథకాలు లభించాలంటే జై భారత్ పార్టీ వ్యవస్థాపకులు అధ్యక్షులు జెడి లక్ష్మీనారాయణ మాజీ సి బి సి ఐ డి డైరెక్టర్ ను అధికారంలోకి తేవాలని అన్నారు ప్రస్తుతం పోటీ చేస్తున్న అభ్యర్థులందరూ గ్రాడ్యుయేట్స్ అని మాస్టర్ సేన అని ఆయన అన్నారు టెక్కలి నియోజకవర్గం లో ఇప్పటికే సంతబొమ్మాలి కోటబొమ్మాళి టెక్కలి మండలాల్లో కొన్ని ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించమని అడుగడుగునా తమ అభిప్రాయాలు సానుకూలంగా వ్యక్తం చేస్తున్నారని అన్నారు నందిగామ మండలంలో కల గ్రామాల్లో జై భారత్ పార్టీకి చెందిన కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేసి అజెండా అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు జై భారత్ పార్టీ యువకులు స్థానిక ప్రజలు ఉన్నారు.

సత్తా చాటిన శ్రీ రామా విద్యార్థులు...

విశాలాంధ్ర - హిరమండలం : మండలకేంద్రమైన హిర మండలం పెద్ద కోరాడ లోని శ్రీ రామేశ్వరి డిగ్రీ కళాశాలలో ఉన్న శ్రీ రామా జూనియర్ కళాశాల విద్యార్థులు శుక్రవారం ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చరని కళాశాల కరస్పాండెంట్ రెడ్డి గోపాల్ రావు శుక్రవారం తెలిపారు. ద్వితీయ సంత్సరం బైపీసీ లో గౌతు జస్మిత 927/1000 మార్కులు సాధించిగా, మొదటి సంత్సరం ఎంపీసీలో డి.చాందిని 451/470 మార్కులు, బి.సంతు 420 మార్కులు, ఎం రేణుక 403 మార్కులు సాధించారన్నారు. ఈసందర్బంగా కరస్పాండెంట్ రెడ్డి గోపాల్‌రావు మాట్లా డుతూ కళాశాల ఉత్తమ ప్రతిభ,, క్రమశిక్షణ, ఆహ్లాదకర వాతావరణం, టాలెంట్ ఉన్న అధ్యాపకులు వలన ఎప్పుడూ కళాశాల ఉత్తమ ప్రతిభ కన బరుస్తూ వస్తుందని అడ్మిషన్స్ జరుగుచున్నాయని ఈ సందర్బంగా విద్యార్థులను ఆర్ గోపాల్ రావు, ప్రిన్సిపాల్ ఎల్ యుగంధర్, అధ్యాపకులు అభినందించారు.

మండలంలో ఇంటర్ సత్తా...

విశాలాంధ్ర - హిరమండలం : శుక్రవారం ప్రభుత్వము ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో హిరమండలం లోని కస్తూరి బా బాలికల విద్యాలయంలోని ఇంటర్ ద్వితీయ సంత్సరం బైపీసీ లో ఆర్ వసంత కుమారి 921 మార్కులు సాధించింది. ప్రథమ సంత్సరం నకు సంబందించి బైపీసీ విద్యార్థిని జి రేఖ 405 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ ఎస్ కృష్ణ వేణి తెలిపారు, ద్వితీయ సంత్సరం లో 57,6 శాతం, ప్రథమ సంత్సరం లో 70.9 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కృష్ణ వేణి తెలిపారు, కల్ల ట లోని కార్మెల్ జూనియర్ కళాశాల ఇంటర్ ద్వితీయ సంత్సరం ఎం పి సి లో ఎం గీతిక 975 మార్కులు సాధించారు ప్రథమ సంత్సరం నకు సంబందించి ఎం పి సి లో కే నాని 451 మార్కులు, ఎస్ నరేంద్ర,451, కే వెంకట్ సాయి 450 మార్కులు, బైపీసీ లో కే గీతారాణి 421 మార్కులు తో సత్తా చాటారని యాజమాన్యం వెల్లడించారు.

ఎడెక్స్ కోర్సులపై సమీక్ష

విశాలాంధ్ర - ఎచ్చర్ల : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇడెక్స్ కోర్సులపై రాష్ట్ర ఉన్నత విద్యా మండలి శుక్రవారం వర్చువల్ విధానంలో సమీక్షించింది ఏడెక్స్ కోర్సుల్లో పూర్తిస్థాయిలో విద్యార్థుల చేరికతో పాటు అవగాహన పెంచాలని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ కె హేమచంద్ర రెడ్డి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఉమామహేశ్వరీలు సూచించారు వీఆర్‌ఏయు పరిధిలో 3,000 మంది వరకు విద్యార్థులు ఈ కోర్సుల్లో తమ పేర్లను నమోదు చేసుకున్నట్లు వర్సిటీ అధికారులు వివరించారు వీఆర్‌ఏయువిసి ప్రొఫెసర్ కేఆర్ రజిని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి సుజాత ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎస్ ఉదయభాస్కర్ డాక్టర్ సిహెచ్ రాజశేఖర్ రావు తదితరులు పాల్గొన్నారు,

నన్ను అభిమానించి ముందుకు నడిపించండి

జైభారత్ నేషనల్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పరమేశ్వరరావు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : మీ అందరి అభిమానిగా నన్ను అభిమానించి నన్ను ముందుకు నడిపించాలని టెక్కలి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బైపల్లి పరమేశ్వరరావు అన్నారు. దండుగో పాలపురంలో శుక్రవారము ఎన్ని కల ప్రచారం నిర్వహించారు. ప్రస్తుత రోజుల్లో ఎంతోమంది యువకులు పెద్ద చదువులు చదివి ఉద్యోగాలు ఉద్యోగాలు భవిష్యత్తు లేకుండా లేకుండా ఉండిపో తున్నారని యువకులందరము ఏకతాటిపై ఉండి పార్టీ వ్యవస్థాపకులు, అధ్యక్షులు జెడి లక్ష్మీ నారాయణకు తోడుగా ఉంటే రాబోవు కాలంలో ఉపాధి, ఉద్యోగాలు దొరికే అవకాశం ఉంటుందని అన్నారు. అలాగే జై భారత్ పార్టీ కి చెందిన కరపత్రాలు యువకులతో కలిసి ఇంటింటికి ఇచ్చి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో జై భారత్ జాతీయ పార్టీ టెక్కలి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కి ఆహ్వానించి విజయ తిలకాలు దిద్ది, సన్మానాలు చేశారు. జయభారత్ నేషనల్ పార్టీ యువకులు, మహిళలు ప్రజలు ఉన్నారు.

అంబేద్కర్ తైలవర్ణ చిత్రాన్ని రూపొందిస్తున్న చిత్రకారుడు శ్రీను

విశాలాంధ్ర - పొందూరు : భారత రాజ్యాంగ నిర్మాత, దార్శనికుడు డా.బి.ఆర్.అం బేద్కర్ జయంతి ఈ నెల 14న జరగనున్న నేపథ్యంలో స్థానిక చిత్రకారుడు కేత శ్రీను ఆ మహానేత చిత్రాన్ని అచ్చంగా రూపొందించే పనిలో నిమగ్నమయ్యాడు.గత పదిహేను సంవత్సరాలుగా శ్రీను తైలవర్ణ చిత్రాలను గీస్తూ ప్రశంసలను పొందుతున్నాడు.ఇంత వరకు 150కి పైగా సాధారణ, తైలవర్ణ చిత్రాలను రూపొందించాడు.తనకు గురువు ఎవ్వరూ లేకపోయినప్పటికీ స్వయం కృషితోనే ఏకలవ్యునిలా ముందుకు సాగుతున్నాడు. గాంధీజీ, నేతాజీ,గౌతమ బుద్ధుడు,మహా శివుడు, షిరిడీ సాయిబాబా, శ్రీవేంకటేశ్వర స్వామి, సరస్వతీ దేవి, నటరాజు తదితర చిత్రాలను రూపొందించాడు. మరెన్నో ప్రకృతి చిత్రాలను రూపొందించాడు. కళింగాంధ్రకు చెందిన నాటి ప్రఖ్యాత కవి అడిదం సూరకవి చిత్రం ఎక్కడా లభించకపోవడంతో భక్తి సమాచారం మాసపత్రిక (విజయనగరం) సంపాదకులు సముద్రాల నాగరాజు, స్థానిక ప్రముఖ రచయిత, నామ విజ్ఞాన వేత్త వాండ్రంగి కొండలరావు చొరవతో శ్రీను ఓ ఊహ చిత్రాన్ని అద్భుతంగా రూపొందించాడు.పలువురి ప్రశంసలు అందుకున్నాడు.ఆ చిత్రమే ప్రామాణికంగా నిలుస్తోంది.అడిదం సూరకవికి ఈ చిత్రం నివాళిగా నిలుస్తోంది.

టీడీపీతోనే అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర - ఆమదాలవలస : తెలుగుదేశం పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యపడుతుందని మండల పార్టీ నాయ కులు తమ్మినేని చంద్రశేఖర్, నూక రాజు, సనపల దిల్లేశ్వరరావు, వండాన ఉదయ్ కుమార్ లు అన్నారు. శుక్రవారం మండలంలోని సైలాడ కుమ్మరిపేట గ్రామాల్లో టిడిపి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. సూప ర్ సిక్స్ పథకాలను ఇంటింటా వివరించారు. తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టి చంద్ర బాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే 4000 రూపాయల పింఛన్ అందిస్తామని వివరించారు. దివ్యాంగులకు 6000, వాలంటీర్లకు పదివేల రూపా యలు వంతున అందించేందుకు ప్రణాళికలు రూపొందించారని వివరించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థి రవికు మార్ కు అంత మద్దతు ప్రకటించాలని కోరా రు. సైలాడ లో జోగి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఇంటింట ప్రచారం నిర్వహించారు. వైసిపి పాలనలో గ్రామీణ ప్రాంతాలు కనీస అభివృ ద్ధికి నోచుకోలేదని వివరించారు. ప్రజలు ఎదుర్కొనే సమస్యలపై తక్షణమే స్పందించే చంద్ర బాబు నాయకత్వానికి ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎండు అప్పలనాయుడు, గుజ్జల లక్ష్మణరావు, అన్నెపు భాస్కరరావు, గొర్రెల సూర్యం తదితరులు ఉన్నారు.

కనిపించని ఆ దైవం కంటే.. కని పెంచే తల్లిదండ్రులు మిన్న

శ్రీ కళ్యాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ లోల్ల రాజేష్

విశాలాంధ్ర - కవిటి : కనిపించని ఆ దైవం కంటే.. కని పెంచే తల్లిదండ్రులు మిన్న..అమ్మానాన్నలు దేవుళ్లతో సమానం అని జన్మనిచ్చి ఇంతటి వారిని చేసిన తల్లి దండ్రులకు ఏమిచ్చిన రుణం తీర్చుకోగలమని ప్రత్యక్ష దైవాలైన వారిని వదిలేసి కనిపించని దేవుడి కోసం గుళ్ళ,,గోపురాల చుట్టూ తిరుగుతామని, పాఠశాలకు వెళ్లే ముందు అమ్మా నాన్నలకు దండం పెట్టి వెళ్లాలని శ్రీ కళ్యాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ లోల రాజేష్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రం లోని శ్రీ కళ్యాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆవరణంలో అమ్మానాన్నలకు పాద పూజ అనే కార్యక్రమాన్ని పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ లోల్ల రాజేష్ మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం అమ్మానాన్నల పాద పూజ చేసి పాఠశాలకు వెళ్లాలని విద్యార్థులకు తెలిపారు. అంతే కాక నేడు తల్లిదండ్రులకు బిడ్డలకు మధ్య అనుబంధం తగ్గు తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా పాల్గొన్న రిటైర్డ్ తెలుగు ఉపాధ్యాయులు బందరు ఉమా మహేశ్వరరావు తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ చక్కని సాంప్రదాయం గల కార్యక్రమాన్ని పాఠశాలలో నిర్వహించడం ద్వారా విద్యార్థులలో సనాతన సాంప్ర దాయం పెరిగి విద్యా ర్థులు చక్కని మార్గం లో నడుచుటకు ఇటువంటి కార్య క్రమాలు ఎంతో దోహద పడతాయని ఆయన అన్నారు. తల్లి తండ్రి విద్యార్థులు పట్ల చూపించే అనురాగ ఆప్యాయతలు ఎంతో చక్కగా ఉండుటకు ఇటువంటి పాదపూజ కార్యక్రమం చక్కని మార్గాన్ని విద్యార్థులకు ఇస్తుందని అన్నారు. విద్యా ర్థులు తల్లితండ్రులకు పాద పూజ చేసి కాళ్లు కడిగి ఆశీర్వాదం పొందడం జరిగింది ఇటువంటి కార్యక్రమాలు పాఠశాలలో నిర్వ హించడం వల్ల విద్యార్థులు సనాతన ధర్మాన్ని కోల్పో కుండా ఉండి మంచి నడవడికి నాంది పలుకుతుందని విశ్రాంత ఎంఈఓ జానకి రామయ్య అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పండి బిందు మాధవి, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రవీంద్రభారతిలో ఘనంగా కిడ్స్ స్నాతకోత్సవం

విశాలాంధ్ర - సోంపేట : సోంపేటలో గల రవీంద్రభారతి పాఠశాలలో శుక్రవారం కిడ్స్ స్నాతకోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యుకెజి విద్యార్థులతో నృత్య ప్రదర్శనలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కె.సింహాచలం, డీన్ నాగరాజు మాట్లాడుతూ చిన్నారులలో ఇటువంటి కార్యక్రమాల ద్వారా మానసిక ఉల్లాసం కలుగుతుందని, ఉత్సాహం పెరుగుతుందని, పాఠశాల పట్ల, చదువుల పట్ల ఆసక్తి పెరుగుతుందని అన్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ షీలా చేతుల మీదుగా యుకెజి విద్యార్థులకు పతకాలు అందజేసి ఆయా విద్యార్థులను 1వ తరగతికి ప్రమోట్ చేశారు.

బయోటెక్నాలజీలో ప్రదీప్‌కు డాక్టరేట్

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : ప్రభుత్వ డిగ్రీ కళాశాల శ్రీకాకుళం లో అప్లైడ్ సైన్సెస్ విభాగాధిపతి బయోటెక్నాలజీ అధ్యాపకులు మద మంచి ప్రదీప్ కు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ నుంచి డాక్టర్ డిగ్రీ లభించింది స్టడీ ఆన్ ద క్లినికల్ హిస్టోలాజికల్ బయో కెమికల్ అండ్ మాలిక్యులర్ ఫ్యాక్టర్స్ ఇన్ పోస్ట్ సర్జికల్ ఫోకల్ ఏపీ లేప్సి స్ పై సమర్పించిన పరిశోధనకు డాక్టరేట్ డిగ్రీ ప్రధానం చేశారు బిఆర్‌ఏయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి సుజాత పర్యవేక్షణలో ఈ పరిశోధనను ప్రదీప్ పూర్తి చేయగా ఎందుకు సంబంధించి డాక్టరేట్ డిగ్రీ ప్రొసీడింగ్స్ పత్రాన్ని విసి ప్రొఫెసర్ కె.ఆర్ రజిని తన ఛాంబర్ లో శుక్రవారం అందజేశారు.

కూటమి విజయంతోనే అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర - రణస్థలం : కూటమి అభ్యర్థుల విజయంతోనే రాష్ట్ర అభివృద్ధి పూర్తి స్థాయిలో సాధ్యమని ఎచ్చెర్ల నియోజకవర్గ కూటమి అభ్యర్థి నడుకుదుటి ఈశ్వర రావు అన్నారు. ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెం, కుప్పిలి, కొయ్యాం, బడివానిపేట డి మత్స్యలేసం, అజ్జరాం తదితర గ్రామాల్లో శుక్రవారం ఆత్మీయ కలయిక కార్యక్రమాన్ని నిర్వహించారు వైసిపి ఐదేళ్ల పాలనలో అభివృద్ధి శూన్యం అన్నారు ఈ గ్రామాల్లోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా మాజీ అధ్యక్షుడు చౌదరి నారాయణమూర్తి బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పైడి వేణుగోపాలం జనసేన నియోజకవర్గం ఇన్చార్జి విశ్వక్సేన్ టిడిపి నేతలు బెందు మల్లేశ్వర రావు గాలి వెంకటరెడ్డి అన్ని భువనేశ్వర్రావు పైడి ముఖలింగం బల్లాడ అరుణ బోర శ్రీనివాసరావు బండ రాజారావు జేవి రమణమూర్తి మూకల్ల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు

ఇంటర్మీడియట్ ఫలితాల్లో 'శ్రీ సంపత్ సాయి' విధ్యార్థినిల ప్రతిభ

విశాలాంధ్ర - నరసన్నపేట : ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో స్థానిక శ్రీ సంపత్ సాయి జూనియర్ కళాశాలకు చెందిన విధ్యార్థిని, విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. కళాశాలకు చెందిన పాగోటి దివ్య, 465/470(ఎంపిసి, ఈ.ఎం) అత్యధిక మార్కులు జిల్లాలో సాధించి, ప్రధమ శ్రేణి కైవసం చేసుకోగా, ముచ్చేటి వనిత, తర్రా సరస్వతి, డి.రూపేష్ శర్మ 464/470, ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణత పొందారు. అలాగే జామి లక్ష్మి, 462/470 మార్కులు కైవసం చేసుకోగా, నందుపల్లి శిరీషా, ఎస్.నర్సింహనాయుడు, 461/470మార్కులతో తృతీయ స్థానం సంపాదించుకున్నారు. అలాగే బై.పి.సి(ఈ.ఎం)లో దూడ భారతి, 433/440మార్కులు సాధించి, ప్రధమ శ్రేణిలో ఉత్తీర్ణులు కాగా, జుత్తు గౌతమి, 429/440, గంగు ప్రియాంక, 428/440మార్కులు సాధించి, ద్వితీయ శ్రేణితో ఉత్తీర్ణత సాధించారు. అలాగే కోట్ని మనీషా, రొక్కం సౌమ్యశ్రీ, 426/440మార్కులు సాధించగా, మెరుగు మాధురి, 421/440మార్కులు సాధించి, తృతీయ స్థానంలో ఉత్తీర్ణత పొందారు. జిల్లాలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు, వారి తల్లితండ్రులకు కళాశాల యాజమాన్యానకి శ్రీ సంపత్‌సాయి కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, గణపతిరావు అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ జ్ఞానజ్యోతి స్కూల్ కరస్పాండెంట్, వెలమల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో ఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్రతిభ

విశాలాంధ్ర - కవిటి : మండలంలోని రాజపురం ఆదర్శ పాఠశాల ఇంటర్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. శుక్రవారం విడుదలైన ఇంటర్ ఫలితాలలో ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు 55 శాతం,ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 65 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ ఎం.ఈశ్వరరావు తెలిపారు.రెండవ సంవత్సరం ఎంపీసీలో కే రేష్మ (867/1000),బైపీసీ నుండి ఎస్ బసంతి (390/440) మార్కులు సాధించారు. అలాగే మొదటి సంవత్సరం ఎంపీసీ నుండి వడ్డిన నీరజ (446/470) ఎంపీసీ లో అత్యధిక మార్కులు సాధించింది. సెకండ్ ఇయర్ బైపిసి నుండి రుతి (940/1000) మార్కులు అత్యధిక సాధించినట్లు ఈశ్వర రావు తెలిపారు. ఈ సందర్భంగా అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రిన్సిపల్ ఈశ్వరరావు తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు. ఎస్విజె జూనియర్ కళాశాలలో... మండల కేంద్రంలోని ఎస్‌విజె జూనియర్ కళాశాల విద్యార్థులు శుక్రవారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో మంచి ప్రతిభ కనబరిచారు.ఇంటర్ బైపిసి మొదటి సంవత్సరం ఫలితాలలో పైల గాయత్రి409/440 మార్కులు సాధించింది.ఎంపీసీ లో పిట్ట పల్లవి 448/470 మార్కులు సాధించింది. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ ఫలితాలలో దూగాన ప్రభ 907/1000, కోట శ్రీనిత్ 899/1000, తేప్పల కావ్య 887/1000, ముత్యాల మేఘన 867/1000 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు. వీరికి ఎస్విజే విద్యాసంస్థల కరస్పాండెంట్ బివివి ప్రసాద్ రావు (కింగ్), అధ్యాపకు సిబ్బంది అభినందించారు.

డా.జీవితేశ్వరరావుకు బెదిరింపులు ..కాశీబుగ్గ పోలీసులకు ఫిర్యాదు

విశాలాంధ్ర - పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీకి చెందిన ప్రముఖ వైద్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ దువ్వాడ జీవితేశ్వరరావుకు మున్సిపాలిటీ పరిధిలోని నీలాపురం కాలనీకి చెందిన శ్రీరంగం సురేష్, ఖరక్‌పూర్‌కు చెందిన గుర్తు తెలియని వ్యక్తులు గురువారం రాత్రి ఫోన్ చేసి నానా దుర్భాషలాడుతూ నిన్ను చంపుతామని ఫోన్‌లో బెధిరించారని, దీనిపై కాశీబుగ్గ పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని డాక్టర్ జీవితేశ్వరరావు శుక్రవారం తెలిపారు. శ్రీరంగం సురేష్ వ్యక్తి కాంగ్రెస్ పార్టీ పలాస నియోజకవర్గం అభ్యర్థిగా టికెట్ ఆశించి ధరఖాస్తు కూడా చేసి ఉన్నాడని, అయితే పార్టీ అధిష్టానం ఇటీవల పలాస కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మజ్జి త్రినాద్‌బాబుకు ప్రకటించిందని తెలిపారు. దీంతో పార్టీ టిక్కెట్ ఇచ్చి ఉంటే తనకు లక్షల మొత్తం ఆదాయం వచ్చి ఉండేదని, పార్టీ టిక్కెట్ రాకుండా చేసి నా కడుపు కొట్టావని, నీచమైన పదజాలంతో దుర్భాషలాడారని, అదే విధంగా ఖరక్‌పూర్ నుంచి పలాస వచ్చిన మరో వ్యక్తి అంతకు ముందే తనకు ఫోన్ చేసి హిందిలో మాట్లాడుతూ చంపుతానని కూడా బెధిరించడం జరిగిందన్నారు. వాస్తవానికి శ్రీరంగం సురేష్ అనే వ్యక్తి నేరచరిత్ర కలిగి ఉన్నాడని, గతంలో పలువురుపై దాడి చేసిన సంఘటనలు కూడా ఉన్నాయని, ఈయనపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేస్తూ తనకు వచ్చిన ఫోన్ కాల్ రికార్డులను కూడా పోలీసులకు అందజేయడం జరిగిందని తెలిపారు. దీనిపై కాశీబుగ్గ పోలీసులు శ్రీరంగం సురేష్‌కు పోలీసుస్టేషన్‌కు పిలిపించి విచారిస్తున్నారు.

మా గ్రామంలో నీరు మేమే వాడుకుంటాం

పోర్టు పనులకు నీరు తరలించకుండా కట్టడి చర్యలు..యామల పేట గ్రామస్తుల తీర్మానం

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ఈ మండలం యామల పేట గ్రామస్తులు గ్రామంలోని వ్యవసాయ బోర్లలో ఉన్న నీటిని, భూగర్భ జలాలను తమ గ్రామ అవసరాలకే వాడుకుంటామని, శుక్రవారం గ్రామ సభలో తీర్మానం చేశారు. ఈ మేరకు పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ ప్రతినిధి ముదిలి సంజీవ్, పంచాయతీ కార్యదర్శి కేశవరావు ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. గ్రామంలోని వ్యవసాయ నిమిత్తం వేసిన బోర్లనుంచి మూలపేట పోర్టుకు, ఇతర కార్యక్రమాలకు అమ్మకోకుండా నిబంధనలు విధిస్తూ తీర్మానించారు. తమ గ్రామ సమీపంలో ఎన్నో ఏళ్లగా ఉన్న ఎన్ఎస్ కంపెనీలో గ్రామస్తులు 200 మంది వరకు ఉపాధి పొందడంతో ఆ కంపెనీకి మినహాయించి వేరే ఇతర కార్యక్రమాలకు నీటిని తరలించకూడదని నిర్ణయించారు. కాగా ఈనెల 11వ తేదీన గ్రామంలోని బోర్ల ద్వారా తాగునీరు బయట గ్రామాలకు తరలింపును వ్యతిరేకిస్తూ పంచాయతీ కార్యాలయం వద్ద మహిళలు, యువత నిరసన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు భూగర్భ జలాలు అందక గ్రామంలోని ప్రజలు ఇబ్బందులు పడుతున్నామని గుర్తించిన గ్రామస్తులు ఏకాభిప్రాయానికి వచ్చారు. ఈ తీర్మానాన్ని పంచాయతీ కార్యదర్శి ద్వారా ఎంపీడీవోకు పంపిస్తున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో వైఎస్ సర్పంచ్ జగన్నాధ రావు, గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ మధు, మోహన్ రావు, ఎల్ రామిరెడ్డి, జి భాస్కరరావు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన సంస్కార భారతి

విశాలాంధ్ర - సోంపేట : ఇంటర్, డిగ్రీ ఫలితాల్లో ప్రతి ఏటా జిల్లా స్థాయిలో సత్తా చాటుతున్న సోంపేట పట్టణంలో గల సంస్కారభారతి జూనియర్ కళాశాల శుక్రవారం వెలువడిన ఫలితాల్లో మరోసారి తన సత్తా చాటింది. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 8 మంది విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభతో అదరగొట్టారు. ఎంపీసీ ఇంగ్లీష్ మీడియం విభాగంలో వెయ్యి మార్కులకు గాను రిషిక ఆచారి 989, పైల సందీప్ 989, ఇప్పిలి లోహిత్ 985, జీరు సంధ్య 979, జి.ఓంకార్ 979, నర్తు మనోజ్ 973 మార్కులతో సత్తా చాటారు. బైపీసీ ఇంగ్లీష్‌మీడియం విభాగంలో టి.మమత 953 మార్కులు, సిహెచ్.రాణి తెలుగు మీడియంలో 949 మార్కులు సాధించారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లోను 9 మంది విద్యార్థులు తమ హవా చాటుకున్నారు. ఎంపీసీ ఇంగ్లీష్‌మీడియంలో రాహుల్ 464, టి.అనురాధ 457, పవిత్ర 457, పి.బేబీరాణి 455, టి.ప్రవల్లిక 455 మార్కులుసాధించారు. బైపిసి ఇంగ్లీష్‌మీడియంలో బావన కృతి 414, శిరీష పండా 411 మార్కులు సాధించారు. హెచ్ఇసి విభాగంలో 456 మార్కులు, సీఈసీ విభాగంలో వై.పావని 453 మార్కులు సాధించారు. ఉత్తమ ప్రతిభ సాధించిన ఈ విద్యార్థులను కళాశాల యాజమాన్యం శుక్రవారం కళాశాల ఆవరణలో ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థ చైర్మన్ వై.దేవరాజు, కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ డాక్టర్ నిమ్మన దాసు, శ్రీనుబాబు, ప్రిన్సిపాల్ శ్రీనుబాబు, కవిబాబు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాలలో ప్రభంజనం

విశాలాంధ్ర - మెళియాపుట్టి : శుక్రవారం విడుదలైన ఇంటర్ పరీక్ష ఫలితాలలో విద్యార్థుల అత్యధిక మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. ఈ నేపథ్యంలో మెళియాపుట్టి మండలంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన నిఖిత మజ్జి ద్వితీయ సంవత్సరం ఎంపీసీ గ్రూపులో 1000 కి 961 మార్కులతో ప్రథమ స్థానంలో నిలవగా అంకిత మజ్జి 919 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచింది. అదేవిధంగా ద్వితీయ సంవత్సరంలో రేష్మ, పద్మావతిలు 863, 847 మార్కులతో నిలిచారు. అలాగే ఫస్ట్ ఇయర్ కి సంబంధించి ఎంపీసీ గ్రూపు నుంచి సురేందర్ మజ్జి 412 మార్కులు, బైపీసీ నుంచి ఖిరోమణి మజ్జి 350, సీఈసీలో డీ. ప్రవంతి 398, హెచ్ఈసీ నుంచి జాస్మిన్ సబర్ 434 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచినట్టు కళాశాల ప్రిన్సిపాల్ పైడి పద్మావతి తెలిపారు. అలాగే చాపరలోని ఎస్ కె కె జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సర ఎంపీసీలో 470 మార్కులకు 451 మార్కులను చదువుల జ్ఞానేశ్వర్ రావు సాధించారని, ద్వితీయ స్థానంలో పేకల శరత్ వంశీ 445 మార్కులు సాధించారన్నారు. ప్రథమ సంవత్సరం బైపీసీలో 440 మార్కులకు 427 మార్కులు తామర మనీష 427 సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. అలాగే ద్వితీయ సంవత్సరంలోని ఎంపీసీలో 1000 కి 971 మార్కులతో చెల్లి పవిత్ర కుమారి కళాశాల టాపర్ గా నిలిచిందని, ద్వితీయ స్థానం ఇప్పిలి తనుశ్రీ 964 మార్కులు సాధించారని, ద్వితీయ సంవత్సరం బైపీసీలో జామాన తీర్థవేణి 1000 కి 939 మార్కులతో ప్రథమ స్థానంలో నిలవగా 936 మార్కులతో గులివిందల పవిత్ర ద్వితీయ స్థానంలో నిలిచారని కళాశాల ప్రిన్సిపాల్ దయానందు తెలిపారు.

మొదటి విడత ఇవిఎం రెండమనైజేషన్ ప్రక్రియ పూర్తి

జిల్లా ఎన్నికల అధికారి డా. మనజీర్ జీలాని సమూన్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : మొదటి విడత ఇవిఎం రెండమనైజేషన్ ప్రక్రియ నిర్దేశిత వెబ్సైట్లో పూర్తి అయిందని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డా. మనజీర్ జీలాని సమూన్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఎన్నికల కమిషన్ సూచనల మేరకు ఈ.యమ్.ఎస్ 2.ఓ నిర్దేశిత వెబ్సైట్లో మొదటి విడత ఇవిఎం రెండమనైజేషన్ ప్రక్రియ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పూర్తయినట్లు జిల్లా కలెక్టర్ స్పష్టం చేసారు. ఈ ప్రక్రియలో డిఆర్ఓ ఎం గణపతి రావు, ఈవిఎంల నోడల్ అధికారిణి జిల్లా ఉపాధికల్పనాధికారుణి సుధా, సర్వశిక్ష అభియాన్ ఎ.పి.సి జయప్రకాశ్ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరయ్యారు.

తాగునీటి సమస్యను నివారించాలి

విశాలాంధ్ర - పలాస : పలాస మున్సిపాలిటీలో తాగునీటి ఎద్దడిని పూర్తి స్థాయిలో నివారించాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు డిమాండ్ చేశారు. శుక్రవారం పలాసలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంత రాయం లేకుండా ప్రజలకు తాగునీరు అందించాలని, ప్రతీ వార్డుకు తాగు నీరు సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, నీటి సమస్యలు అధికంగా ఉన్న చోట ప్రత్యామ్నాయ మార్గంలో మంచినీరు అందించే విధంగా ప్రణాళికలు చేయాలని, ఇప్పటికే అధికారుల చుట్టు ప్రజలు తిరిగి తిరిగి కాళ్లు అరిగి పోయావని, ఇప్పటికైనా మున్సిపల్ యంత్రాంగం స్పందించి ప్రజలకు పూర్తి స్థాయిలో తాగునీరు సరఫరా చేయాలని కోరారు. ఆయనతో పాటు సప్ప నవీన్, మల్లా శ్రీను, రవిశంకర్ గుప్తా, గురిటి సూర్యనారాయణ, డొక్కరి శంకర్, హరి శంకర్, శాసనపూరి మురళీ, జోగ మల్లి, ఆనంద్, సింహాచలం, దేవుడయ్యలు పాల్గొన్నారు.

ఇంటర్‌లో ఉత్తమ విద్యార్థి శశికుమార్

విశాలాంధ్ర - కొత్తూరు : కొత్తూరు గ్రామానికి చెందిన చొడవరపు శశికుమార్ ఇంటర్ ఫైనల్ ఫలితాల్లో ఉత్తమ రెంక్ సాధించారు. మొత్తం 981/1000 మార్కులు (ఏంపిసి) వచ్చాయి విశాఖలో ఒక ప్రైవేట్ కాలేజ్ శశి కుమార్ చదువారు తండ్రి గోవిందరావుబీజేపీ పార్టీలో రాష్ట్ర స్థాయి నాయకుడు.

మరోసారి సత్తా చాటిన నారాయణ కళాశాల విద్యార్థులు

విశాలాంధ్ర - గార : శుక్రవారం విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో ఈసారి కూడా నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థులు తమ విజయదుందుభిని మ్రోరోగించారు. ఇంటర్ ఫలితాల్లో శ్రీకా కుళం నగరంలోని 80ఫీట్ లో ఉన్న నారాయణ జూనియర్ కళాశాల అద్భుత ఫలితాలను సొంతం చేసుకుందని కళాశాల ప్రిన్సిపల్ ఆర్ ఎం కుమార్ తెలియజేశారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక పత్రికా ప్రకటనను విడుదల చేశారు. మొదటి సంవత్సరంలో వెలమల లీలాకుమారి 466 మార్కులతో జిల్లా మొదటి ర్యాంక్ సాధించగా,గురుగుబెల్లి రేణుక, గుండ దేవి ప్రియలకు వరుసగా 464,464 మార్కులు చొప్పున సాధించారు. మొదటి సంవత్సరం బైపీసీలో పిసిని లిఖిత,ఊన్న వినీల కుమారి, మరపట్ల హర్షితా వరుసగా 431,430,430 మార్కులు సాధించినట్లు ఆయన వెల్లడించారు. అలాగే ద్వితీయ సంవత్సరం ఎంపీసిలో బోగి సుస్మశ్రీ -986,అలుపాన సింధు -985, బాగు సుప్రియ -984 చొప్పున మార్కులు సొంతం చేసుకున్నారని అన్నారు. వారి విజయానికి తోడ్పాటు అందించిన విద్యార్థుల తల్లిదండ్రులతోపాటు కళాశాల సిబ్బందికి ఆయన అభినందనలు తెలియజేశారు.

మోడల్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - సోంపేట : సోంపేట మోడల్ కళాశాల విద్యార్థులు ఇంటర్ పరీక్షల్లో ప్రతిభ చాటారు. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపాల్ చిన్నాజీవర్మ అందించిన సమాచారం మేరకు ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో ఎంపీసీలో అత్యధికంగా 458 మార్కులు, బైపీసీలో అత్యధికంగా 380 మార్కులు, సీఈసీలో అత్యధికంగా 360 మార్కులు విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. ఇంటర్ సెకండరీయర్‌లో ఎంపీసీ విభాగంలో అత్యధికంగా 958 మార్కులు, బైపీసీలో 918 మార్కులు, సీఈసీలో 945 మార్కులు, ఎంఈసీలో 867 మార్కులు సాధించినట్లు తెలిపారు.

వైసీపీ అమలు చేసిన సంక్షేమాన్ని ప్రజలకు వివరించండి

- కలిసికట్టుగా పనిచేసి జిల్లాలో క్లీన్‌స్వీప్ చేయాలి

- వైఎస్ఆర్సిపి రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి

విశాలాంధ్ర - అరసవల్లి : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున రానున్న ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థుల గెలుపుకోసం ప్రతి సచివాలయం పరిధిలో ప్రతి రోజు ప్రచారం చేయాలని ఆ పార్టీ రీజినల్ కో-ఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. శ్రీకాకుళం పార్లమెంట్ స్థానంతో పాటు జిల్లాలోని అన్ని శాసనసభ స్థానాలలో అభ్యర్థుల గెలుపుకోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. శ్రీకాకుళం నగరంలోని 80 అడుగుల రోడ్డులో గల ఆనందమయి కళ్యాణ మండపంలో శుక్రవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ అధ్యక్షతన విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో శ్రీకాకుళం పార్లమెంట్ స్థానంతో పాటు అసెంబ్లీ స్థానాలకి పోటీ చేస్తున్న అభ్యర్థులు ఆయా నియోజకవర్గాల ముఖ్యనాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రీజినల్ కో ఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకి ఇంకా 30 రోజులే సమయం ఉందన్నారు. సంక్షేమ పథకాలు అందుకున్న ప్రతి కుటుంబం ఇంటికి వెళ్ళి విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అబ్యర్థులను ఆదరించి ఆశీర్వదించాలని కోరమన్నారు. అభ్యర్థులే ప్రచారం చేస్తారని చూడొద్దని సూచించారు. ఎవరికి వారు నాయకులు సచివాలయం పరిధిలో రోజు ప్రచారం చేయాలని స్పష్టం చేసారు. మూడు పార్టీలు కలిసి పోటీ చేస్తున్న దృష్ట్యా వారికి బుద్ధిచెప్పాలని ప్రజలకి సూచించాలని తెలియజేసారు. ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని వై.వి.సుబ్బారెడ్డి పార్టీ శ్రేణులకి దిశా నిర్దేశం చేశారు.

వెనుకబడిన జిల్లాల అభివృద్ధి వైసీపీతోనే సాధ్యం - మజ్జి శ్రీనివాసరావు వెనుకబడిన శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల అభివృద్ధి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని డిప్యూటీ రీజినల్ కో- ఆర్డినేటర్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. వెనుకబడ్డ జిల్లాలు అభివృద్ధి చెందకుండా ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని వాటిని తిప్పికొట్టాలన్నారు. నాయకులు మధ్య చిన్నచిన్న వివాదాలు ఉంటే పరిష్కరించుకుందామన్నారు. నూటికి నూరు శాతం ఎంపి స్థానాలు, ఎమ్మెల్యే స్థానాలను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలవబోతుందన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే శ్రీకాకుళం జిల్లాను అన్ని విదాలుగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. నాయకులుగా నిరూపించుకునేందుకు ఎన్నికలే కొలమానం- ధర్మాన...రాజకీయ పార్టీలో పనిచేసే వారు నాయకులుగా నిరూపించుకునేందుకు ఎన్నికలే కొలమానమని సీనియర్ రాజకీయ నాయకుడు శ్రీకాకుళం నియోజకవర్గ వైసీపి అభ్యర్థి ధర్మాన ప్రసాదరావు అన్నారు. క్షేత్ర స్థాయి నుంచి పనిచేసుకునే ఈ స్థాయికి తాను రావడం జరిగిందని గుర్తు చేశారు. నియోజకవర్గాలలోసమస్యలను స్థానిక నాయకత్వాలు పరిష్కరించుకోవాలన్నారు. స్థానికులు ఎవరికి వారుగా కార్యక్రమాలను రూపొందించుకుని ఎన్నికలలో పార్టీ గెలుపుకోసం పనిచేయాలన్నారు. వాలంటీర్లతో రిజైన్ చేయించి పార్టీ కోసం పనిచేయించండని ఆయన సూచించారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్ళీ వాలంటీర్లకి అవకాశం ఇద్దామన్నారు. పోల్ మ్యానేజ్మెంట్ ను జాగ్రత్తగా చేయాలన్నారు. పోటాపోటీ స్థానాల్లో గెలు పొందేందుకు పాల్ మ్యానేజ్మెంట్ దోహద పడుతుందన్నారు. ఓటర్లను వెంటపడి ఓట్లు వేయించాలని సూచించారు. నామినేషన్ల బాధ్యత రాజీనామా చేసిన వాలంటీర్లకి బాధ్యతను అప్పగిస్తే వారే జనసమీకరణ చేస్తారన్నారు. 40 యేళ్ళ రాజకీయ జీవితంలో ఈ ఐదేళ్ళలోనే ఎక్కువ పేరు వచ్చిందన్నారు. సోషల్ మీడియా పుణ్యమాని తనకు మంచి పేరు వస్తుందన్నారు. మరోసారి శ్రీకాకుళం నుంచి మంచి మెజార్టీతో గెలుస్తామన్నారు.

శతృవులను తక్కువగా అంచనా వేయకండి- తమ్మినేని... ఎన్నికల బరిలో నిలుస్తున్న శతృవులను తక్కువగా అంచనా వేయవద్దని ఆమదాలవలస నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తమ్మినేని సీతారం సూచించారు. అంచానా వేసి ధీమా పడిపోతే దెబ్బతింటామన్నారు. ప్రత్యర్థులు రకరకాల వ్యూహాలతో వస్తున్నారని వారి ఆటలను సాగనివ్వవద్దన్నారు. ఎంపి రామ్మోహన్ నాయుడు ఏమి చేసారని ఓట్లు అడుగుతున్నారన్నారు. కేంద్రం నుంచి జిల్లాకి ఒక్క ప్రాజెక్ట్ ను కూడా తీసుకులేకపోతున్నారన్నారు.

వైఎస్ఆర్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయం- సీదిరి... రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి మరోసారి రావడం ఖాయమని పలాస నియోజకవర్గ అభ్యర్థి డా. సీదిరి అప్పలరాజు అన్నారు. కింజరాపు రామ్మోహన్ నాయుడు టిడిపికి స్టార్ క్యాంపైనర్ కాదని అద్దె మైక్ అన్నారు. రెండు సార్లు ఎంపిగా పనిచేసిన ఆయన జిల్లాకి చేసిందేమీ లేదన్నారు. రైల్వే స్టేషన్ లలో బెంచీలు వేయడం తప్పా ఆయన ఏమి చేయలేదన్నారు. ఎంపి రామ్మోహన్ నాయుడును చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమైఖ్యంగా పోరాడితే రానున్న ఎన్నికలలో ప్రతిపక్ష ఎక్కడా కనబడదన్నారు. జిల్లాలో అన్ని సీట్లు గెలుస్తామని ధీమాను వ్యక్తం చేసారు. ఈ విస్తృత స్థాయి సమావేశంలో శ్రీకాకుళం పార్లమెంట్ స్థానం అభ్యర్థి పేరాడ తిలక్, ఎచ్చెర్ల, పాతపట్నం, టెక్కలి, ఇచ్చాపురం, పాలకొండ శాసనసభ అభ్యర్థులు గొర్లె కిరణ్ కుమార్ రెడ్డి శాంతి, దువ్వాడ శ్రీనివాస్ పిరియా విజయసాయిరాజ్, విశ్వసరాయి కళావతిలతో పాటు ఎంఎల్ సిలు పాలవలస విక్రాంత్ నర్తు రామారావు, కార్పొరేషన్ చైర్మన్లు, మాజీ మున్సిపల్ చైర్మన్లు ఇతర ముఖ్యనాయకులు అంతా పాల్గొన్నారు.

ఉపాధి పనులు అడ్డుకోవడంపై మూలపేట వాసుల ఆగ్రహం

పోర్టు వాహనాలు అడ్డగింత

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ఈ మండలం మూల పేట పోర్టు నిర్వాసిత ప్రాంతం మూల పేటలో గ్రామస్తులు రెండు రోజులుగా నిర్వహిస్తున్న ఉపాధి పనులను శుక్రవారం పోర్టు అధికారులు వచ్చి నిలిపివేశారు. దీంతో ఆగ్రహించిన మూలపేట గ్రామస్తులు, ఉపాధి కూలీలు పోర్టు వాహనాలను అడ్డుకొని ఆందోళనకు దిగారు. మా గ్రామంలో మేమున్నంతవరకు ఉపాధి పనులు అడ్డుకునే హక్కు పోర్టు యాజమాన్యానికి ఎవరు ఇచ్చారని నిలదీశారు. ఉపాధి పనులను పోర్టు సిబ్బంది వచ్చి పదేపదే అడ్డు చెప్పడంతో వివాదం చెలరేగింది. పోర్టు కోసం భూములు ఇచ్చి మళ్లీ ఎందుకు పనులు చేస్తున్నారని పోర్ట్ అధికారులు ప్రశ్నించడం తో గ్రామస్తులు ఆగ్రహించారు. దీంతో శుక్రవారం ఉదయం పోర్టుకు వచ్చే పలు ఉద్యోగస్తుల వాహనాలను, రాళు మట్టి తరలిస్తున్న లారీలను నిలుపుదల చేశారు. తాసిల్దార్,సబ్ కలెక్టర్ ఇతర అధికారులు వచ్చి ఎందుకు ఉపాధి పనులు చేయకూడదో వివరణ ఇవ్వాలని కోరారు.

పలాసపురంలో ఘనంగా కుంకుమపూజలు

విశాలాంధ్ర - సోంపేట : ఈ మండలం పలాసపురం గ్రామంలో శ్రీదత్తాత్రేయ స్వామి వారి ఆలయ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం పెద్దసంఖ్యలో మహిళలచే కుంకుమపూజలు ఘనంగా నిర్వహించారు. వేద పండితుల ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. స్వామి వారి విగ్రహ ప్రతిష్టాపన తదితర కార్యక్రమాలు శనివారం జరగనున్నాయి. ఈ కార్యక్రమాల్లో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొనసున్నారు.

పలాస ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ప్రతిభ

విశాలాంధ్ర - పలాస : పలాస ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న ఇంటర్ విద్యార్థులు నేడు విడుదలైన ఫలితాల్లో ప్రతిభ కనబర్చారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం బైపిసికు చెందిన నిహారిక 1000 మార్కులకు 982 మార్కులు, బెహరా పార్వతి 920, ఎంపిసి గ్రూపులో బెహరా గాయిత్రి 966, సవర రాజు, బెహరా దీప 951, నాయిక్ సౌమ్య 931, సిఇసి గ్రూపులో డి.ప్రసాదరెడ్డి 877, హెచ్ఇసిలో సబర్ నయామి 843, కంప్యూటర్ సైన్సు అండ్ ఇంజనీరింగ్‌లో ఎస్.సంజీత్‌కుమార్ 921, ఎం.నీలిమా 902, ఎ అండ్ టి గ్రూపులో కె.అంజలి 796, ఇంటర్ ప్రధమ సంవత్సరంలో హెచ్ఇసి గ్రూపులో 500 మార్కులకు గాను సవర రేణుక 459, సిఇసి గ్రూపులో ఎస్.కమల 427, సిఎస్ఇ గ్రూపులో జి.ప్రవంతి 442, ఎస్.హేమంత్‌కుమార్ 415, బైపిసిలో ఎస్.మౌనిక 418, ఎంపిసిలో ఆర్.బికాస్ 382 మార్కులు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ నర్సింహమూర్తి తెలిపారు.

విశాలాంధ్ర-కాశీబుగ్గ: కాశీబుగ్గ విద్యావాహిని కళాశాలకు చెందిన ఎంపిసి ఇంగ్లీష్ మీడియాకు చెందిన పల్లి ప్రవళిక 470 మార్కులకుగాను 463 మార్కులు, ద్వితీయ సంవత్సరం ఎంపిసి ఇంగ్లీష్ మీడియా విద్యార్థి లొల్ల మౌనిక 1000 మార్కులకు 985 మార్కులు సాధించగా 400 మార్కులకు పైబడి ప్రథమ సంవత్సవరంలో 60 విద్యార్థులు, ద్వితీయ సంవత్సరంలో 900 మార్కులకు పైబడి 40 మంది విద్యార్థులు ఉత్తీర్ణతలు సాధించారని కళాశాల కరస్పాండెంట్ తిరుమలరావు తెలిపారు. ఉత్తీర్ణతులైన విద్యార్థులను అధ్యాపకులు, కరస్పాండెంట్ అభినందించారు. అలాగే నారాయణ కళాశాలలో ద్వితీయ ఇంటర్ పరీక్షల్లో గీతాంజలి బెహరా 1000 మార్కులకు 967 మార్కులు, సుగ్గు అంకిత 961 మార్కులు, అన్నాబత్తుల అనూషా 949, బైపిసికు చెందిన డిక్కల ప్రవళిక 948 మార్కులు, పోతనపల్లి రోజాశ్రీ 939 మార్కులు, కొండె లఖిత 935 మార్కులు సాధించగా వీరికి కోస్టల్ డి.ఎం డి.మధు, హనుమంతు, ప్రిన్సిపాల్ ఉప్పాడ వెంకటేశ్వరరావు, ఎజిఎం బమ్మిడి నారాయణ, ఉపాధ్యాయులు అభినందించారు.

విశాలాంధ్ర-మందస : మందస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో 75 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని, అత్యధిక శాతం మార్కులు సాధించడం కళాశాలకు విద్యార్థులు సాధించడం కళాశాలకు విద్యార్థులు మంచి పేరు తెచ్చారని ప్రిన్సిపాల్ బచ్చల తేజేశ్వరరావు తెలిపారు.

బైపిసిలో ద్వితీయ సంవత్సరం చదివిన పూజా గౌడు 924 మార్కులు, బైపిసి ప్రథమ సంవత్సరంలో ప్రశాంతి కుమారి బెహరా 470 మార్కులు సాధించారని, బర్నాకుమారి 420, బైపిసిలో అత్యధిక మార్కులు సాధించడానికి జంతు శాస్త్ర అధ్యాపకులు చింతాడ శరత్‌బాబు కృషి చేశారని ఆయన తెలిపారు. అధ్యాపకులు చింతాడ శరత్‌బాబుకు విద్యార్థులకు ఆయన అభినందించారు. అదే విధంగా ఎంపిసిలో సునిల్‌గౌడుకు 951, టి.విష్ణునగర్ 935 మార్కులు, సిఇసిలో సవర మెర్సీ 868 మార్కులు, రాజేష్ గౌడు 866 మార్కులు హెచ్.ఇ.సిలో సాధించారని ఆయన తెలిపారు.

ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన 'జ్ఞానజ్యోతి' విద్యార్థులు

విశాలాంధ్ర - నరసన్నపేట : స్థానిక జ్ఞానజ్యోతి ఐఐటి, మెడికల్ అకాడమీ విద్యా సంస్థకు చెందిన విద్యార్థులు ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ పరీక్షల్లో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి, ఉత్తమ ఫలితాలు సాధించారు. కళాశాలకు చెందిన విద్యార్థులు, ఎంపిసి ఇంగ్లీష్ మీడియంలో వి.గ్రీష్మ, టి.యామినీలు 464/470మార్కులు సాధించి ప్రథమ స్థానం పొందగా, ఎం.మేఘన 463/470మార్కులు సాధించగా, ఆర్.కార్తీక్ 461/470, జి.నమ్రత 460/470మార్కులు సాధించి, ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నారు. అలాగే బైపిసిలో బి.ప్రమీలా 431/440మార్కులు సాధించి ప్రథమ స్థానం చేజిక్కించుకోగా, బి.కళ్యాణీ 430/440మార్కులు సాధించారు. అలాగే పి.తేజేశ్వరి 429/440, జి.శ్రావణి, 426/440, పి.మాధురి 424/440 మార్కులు సాధించి ద్వితీయ స్థానం పొందారు. అంతేకాక ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు, ఎంపిసిలో కె.కుసుమ 982/1000, సాధించగా, వి.సాయి చరణ్ 980/1000 కైవసం చేసుకొని, ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత సాధించారు. ఇక బైపిసిలో ఆర్.శృతి 967/1000, బి.భార్గవి 965/1000మార్కులు సాధించారు. ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించి, కళాశాలకు పేరు తెచ్చిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్, వరుదు ప్రవీణ, యాజమాన్యం పుష్పగుచ్ఛమందించి, అభినందనలు తెలియచేశారు.

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

విశాలాంధ్ర - కవిటి : కవిటి మండలం బొరివంక సబ్ స్టేషన్ కు ఆర్డిఎస్-ఎస్ స్కీం లో కొత్తగా పోల్స్ ఎరెక్షన్,లైన్ స్ట్రిన్నింగ్ కొరకు కొత్తగా పోల్స్ మార్పే క్రమంలో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఇఇ జి ప్రసాద్,ఏఈ నేతాజీ ఒక ప్రకటనలో తెలిపారు.ఆర్డిఎస్ఎస్ స్కీం లో కొత్తగా పోల్స్ ఎరెక్షన్,లైన్ స్ట్రిన్నింగ్ కొరకు 11 కేవీ మానిక్యపురం,11 కె.వి ఆర్డబ్ల్యూఎస్,11 కె.వి ఇద్ది వాణిపాలెం11 కె వి బోరివంక ఫీడర్స్ కి విద్యుత్ సరఫరా నిలిపి వేయ డంతో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్టు వారు తెలిపారు.ఈ నేపథ్యంలో మాణిక్యపురం, బల్లిపుట్టుగ, కుసుంపురం, దూగానపుట్టుగ, బిజీ పుట్టుగ, బొరివంక, ఇద్దివానిపాలెం, వరక పంచాయతీల పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని వారు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని వారు కోరారు.

మర్రిపాడు పంచాయతీలో సూపర్ సిక్స్ కార్యక్రమం

విశాలాంధ్ర - సంతబొమ్మాలి : ఈ మండలం మరిపాడు పంచాయతీలో శుక్రవారం సంతబొమ్మాలి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్ష ప్రధానకార్యదర్శులు జీరు భీమారావు, రెడ్డి అప్పన్న, ముఖ్య నాయకులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే, ఎంపీ కింజరాపునాయుడు, కింజరాపు రామ్మోహన్ నాయుడు ఆధ్వర్యంలో ఇటువంటి తీర గ్రామాలు తో పాటు, టెక్కలి నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి చేసారని అన్నారు. ఈ సందర్భంగా రానున్న తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాల కరపత్రాలను ఇంటింటికి పంచారు. ఈ కార్యక్రమంలో మర్రిపాడు పంచాయతీ సర్పంచ్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ అట్టాడ కల్పన రాంప్రసాదరావు, సంతబొమ్మాలి మండలం అధికార ప్రతినిధి సూరాడ ధనరాజు, మాజీ ఎంపీపీ కరి విష్ణుమూర్తి, వజ్జ ప్రభాకర్ రావు, మాజీ నీటి సంఘం అధ్యక్షుడు కర్రి రామిరెడ్డి, శవ్వాన ప్రసాదరావు, చింతాడ భీమారావు, సత్యనారాయణ, లమత చక్రవర్తి తో పాటు పలువుర తెలుగుదేశం నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ఉన్నారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేలా పనిచేయాలి

రిటర్నింగ్ అధికారి నవీన్ కుమార్

విశాలాంధ్ర - పొందూరు : గ్రామాల్లో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడమే ధ్యేయంగా అధికారులు పనిచేయాలని శ్రీకాకుళం జిల్లా జాయింట్ కలెక్టర్, ఆమదాలవలస రిటర్నింగ్ అధికారి నవీన్ కుమార్ అధికారులకు ఆదేశించారు.మండలం తుంగపేట పాఠశాల పోలింగ్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు.సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక డేగ కన్ను వేయాలని అధికారులకు కోరారు. ప్రతి చెక్ పోస్టుల వద్ద పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని హెచ్చరించారు. అధికారులు బాధ్యతగా పనిచేసే సక్రమంగా పోలింగ్ జరిగేటట్టు చూడవలసిన బాధ్యత మీదేనన్నారు. అధికారులు ఎంతటి వారైనా పని విధానాల్లో నిర్లక్ష్యం చేస్తేక్షమించేది లేదని హెచ్చరించారు. నగదు అక్రమ రవాణా జరగకుండా చూసే బాధ్యత

మీదేనన్నారు.చెక్ పోస్ట్ లకు తనిఖీలలో నిమగ్నమై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఎం పాల్ కిరణ్, ఎంపీడీవో సూర్యనారాయణ, ఎంఈఓ రామరాజు తదితరులు పాల్గొన్నారు.

నీటి సరఫరా కార్మికుల పై తేనెటీగలు దాడి

విశాలాంధ్ర - పలాస : పలాస మున్సిపాలిటీలో పని చేస్తున్న నీటి సరఫరా విభాగం కాంట్రాక్టు కార్మికుల పై శుక్రవారం మధ్యాహ్నం తేనె టీగలు దాడి చేశాయి. నీటి సరఫరా విభాగం కాంట్రాక్టు కార్మికులు ఎస్ మాదవ, మహేష్ పలాస సీతమ్మ గుడి ఎదురుగా ఉన్న మంచి నీటి బావి వద్ద పైపులైన్ పనులు చేస్తుండగా సమీపంలో పంట పొలంలో ఒక రైతు పొగ పెట్టడంతో ఒక్కసారిగా తేనె టీగలు వారి పై దాడి చేసి గాయ పరిచాయి. విషయం తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ టి నాగేంద్ర కుమార్ ఘటనా స్థలానికి చేరుకుని వారిని పలాస ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. ప్రస్తుతం ఎటువంటి ప్రమాదం లేదని వైద్యులు తెలిపారు.

ప్రవేశ పరీక్షకు హాల్ టికెట్లు విడుదల

విశాలాంధ్ర - కవిటి : 2024-25 విద్యా సంవత్సరం నకు గానూ రాజపురం ఆదర్శ పాఠశాల (మోడల్ స్కూల్)లో ఆరో తరగతి ప్రవేశాలకు ఈ నెల 21వ తేదీ న అర్హత పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఎం.ఈశ్వరరావు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ పరీక్ష ఆదివారం ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు రాజపురం ఆదర్శ పాఠశాలలో జరుగుతుందని తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్లు ఆన్లైన్ ద్వారా (హెచ్‌టీటీపీఎస్‌:/ /సీఎస్ఈ.ఏపీ.జీవోవీ.ఇన్/ లేదా హెచ్‌టీటీపీఎస్‌:// ఏపీఎంఎస్. ఏపీసీఎఫ్ఎస్ఎస్.ఇన్/స్టూడెంట్‌లాగిన్.డూ) వెబ్ సైట్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవాలని కోరారు.పరీక్ష ఐదో తరగతి స్థాయిలో ఉంటుందని, తెలుగు, ఇంగ్లీషు మాధ్యమాల్లో రాయవచ్చని ప్రిన్సిపల్ ఈశ్వరరావు తెలిపారు.

కొర్లాం సబ్‌స్టేషన్ పరిధిలో నేడు విద్యుత్ అంతరాయం

విశాలాంధ్ర - సోంపేట : సోంపేట మండలం కొర్లాం సబ్‌స్టేషన్‌పరిధిలో శనివారం చెట్ల కొమ్మలపై వేలాడుతున్న విద్యుత్ వైర్ల నేపథ్యంలో విద్యుత్ అంతరాయం కలుగుతుందని సోంపేట అసిస్టెంట్ ఇంజనీర్ రామారావు పలాస ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రసాదరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు బారువ, చేపల గొల్లగండి, కొర్లాం, లక్కవరం, పలాసపురం, బెంకిలి, జింకిభద్ర తదితర గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఉన్నందున ప్రజల సహకరించాలని కోరారు.

జిల్లా జనసేన పార్టీ జాయింట్ సెక్రెటరీగా జనార్ధన రెడ్డి

విశాలాంధ్ర - సంతబొమ్మాలి : టెక్కలి నియోజకవర్గంలో కల అనపాన జనార్ధన రెడ్డి ని శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ జాయింట్ సెక్రెటరీగా నియమించినట్లు ఆ పార్టీ నాయకుడు చిరంజీవి తెలిపారు. జిల్లా జాయింట్ సెక్రెటరీగా నియమించటం పట్ల పలువురు జనసేన నాయకులు, జనసేన సీనియర్ జిల్లా నాయకుడు చిరంజీవి అభినందనలు తెలియజేశారు.

ఇంటర్‌లో ప్రభంజనం

విశాలాంధ్ర - రణస్థలం : ఏపీమోడల్ స్కూల్ జూనియర్ కళాశాల, కొండములగాం ఇంటర్మీడియట్ ఫలితాలలో ప్రభంజనం. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ లో 980/1000 (సుజాత), బైపీసీ లో 917/1000(సీహెచ్. రూప), సీఈసీ లో 892/1000(జి. అశోక్) మరియు మొత్తం 71 విద్యార్థులు హాజరు కాగా 59 ఉత్తీర్ణులు అయ్యారు. (59/71) …. 83శాతం పాస్ అయ్యారు. అదే విధంగా మొదటి సంవత్సరం లో 76 విద్యార్థులకి 58 విద్యార్దులు ఉత్తీర్ణత పొందారు (58/76) 76శాతం పాస్ అయ్యారు. మొదటి సంవత్సరం లో ఎంపీసీ లో ఎస్ దివ్య 458/470, బైపీసీలో ఆర్ అనుశ్రీ 410/470, మెక్..లో కె. జహ్నవి 347/500), సీఈసీ ఎం.తేజేశ్వరరావు (411/500), ప్రస్తుతం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం అడ్మిషన్ లకు ఆన్లైన్‌లో అప్లికేషన్ అప్లై చేయుటకు చివరి తేది 22/05/24. 10 వ తరగతి ఎగ్జామ్స్ రాసిన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ పి.శ్రీధర్ మరియు సిబ్బంది తెలియజేశారు.

నౌపడ ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ఈ మండలం నౌపడ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు శుక్రవారం విడుదలైన ఫలితాలలో మెరుగైన మార్కులు సాధించారని ప్రిన్సిపల్ భీమేశ్వరరావు తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో నౌపడ గ్రామానికి చెందిన సీరపు కార్తీక్ 959 మార్కులతో ప్రథమ స్థానం, బి.పావని 942 మార్కులతో ద్వితీయ స్థానం సాధించారు. బైపీసీ విభాగంలో ఉద్దాన రామకృష్ణాపురం గ్రామానికి చెందిన కర్ని రాజేశ్వరి 958 మార్కులతో ప్రథమ స్థానం సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 108 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 92.6% తో.. 100 మంది ఉత్తీర్ణులయ్యారు. ప్రథమ సంవత్సరం ఉత్తీర్ణత ఫలితాల్లో 127 మంది పరీక్ష రాయగా 51%తో 66 మంది ఉత్తీర్ణులైనారు. ప్రథమ సంవత్సరం బైపిసి లో కింతల సాహితీ 413 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రిన్సిపల్ ఎస్ భీమేశ్వరరావు, అధ్యాపకులు నౌపడ గ్రామ పెద్దలు అభినందనలు తెలియజేశారు.

ఇంటర్‌లో శ్రీ విద్య జూనియర్ కాలేజీకి ర్యాంకులు పంట

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ఈ మండలం ఇజ్జువరం గ్రామంలో కల శ్రీవిద్య జూనియర్ కళాశాలకు శుక్రవారం రాష్ట్ర విద్యాశాఖ విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉత్తమ ర్యాంకులు లభించాయి. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ లో మార్పు పూజిత 964/1000 మార్కులతో ప్రథమ స్థానం, పి సమీర కు 944/1000 మార్కులతో ద్వితీయ స్థానం లభించింది. , బైపిసి లో గిన్ని స్రవంతి 963/1000మార్కులతో ప్రథమ స్థానం లోనూ, కె జీవిత 930/1000 మార్కులతో ద్వితీయ స్థానం లభించింది. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో దండాసి ప్రవళిక 445/470మార్కులతో ప్రథమ స్థానం లోనూ, ఆర్ దివ్య 444/470 మార్కులతో ద్వితీయ స్థానం లోనూ , బైపిసి లో ఊట్ల సమిత 408/440మార్కులతో ప్రథమ స్థానం లభించింది , హెచ్ ఈ సి లో సెవ్వాకుల ధనరాజ్ 434/500మార్కులతో ప్రథమ స్థానం లోనూ ఉత్తీర్ణత సాదించారు.విద్యార్థులను కళాశాల చైర్మన్ డా,,పేడాడ పరమేశ్వరావు,కరస్పాండెంట్ పేడాడ చంద్రశేఖర్ ఆజాద్, ప్రిన్సిపాల్ ఆర్ రామారావు,అధ్యాపకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

కొత్తూరులో తగ్గిన ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఫలితాలు

విశాలాంధ్ర - కొత్తూరు : కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లో ఈ ఏడాది ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఫలితాలు తగ్గాయి . మొత్తం 139 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 46 మంది ఉత్తీ ర్ణులు (33 శాతం) అయినారు. ద్వితీయ సంవత్సరం లో. 115 మంది.కి గాను 73 మంది ఉత్తీర్ణులు (63 శాతం).అయినారు.